ChimataMusic.com
Patha Patala Parnasala

# ఇంద్రధనుస్సు చీర కట్టి.. చంద్రవదన చేతబట్టే

చిత్రం: గజదొంగ (1981)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

ఇంద్రధనుస్సు చీర కట్టి.. చంద్రవదన చేతబట్టే

చుక్కలకే కులుకొచ్చిందంట.. సూర్యుడికే కునుకొచ్చిందంట

ఇంద్రధనుస్సు చీర కట్టి.. చంద్రవదన చేతబట్టే

చూపులకే పలుకొచ్చిందంట.. జాబిలికే నడకొచ్చిందంట

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

నడిరేయి సమయాన.. ఒడిచేరు తరుణాన

నక్షత్ర చేమంతి జడలల్లనా

నవ్వుల్లో తొలిపువ్వు నే గిల్లనా

ప్రేమ అనే కౌగిలిలో.. పెళ్ళి అనే పందిరిలో

ఇచ్చిపుచ్చుకున్న మాట మంత్రమాయెనే

ఇద్దరొక్కటైన పాట మనుగడాయెనే

ఇంద్రధనుస్సు చీర కట్టి.. చంద్రవదన చేతబట్టే

చూపులకే పలుకొచ్చిందంట.. జాబిలికే నడకొచ్చిందంట

చరణం 2:

ఆరారు ఋతువుల్లో.. అందాల మధువుల్లో

అరుదైన రుచులెన్నో అందించనా

విరితేనెల్లో తానమాడించనా

పరువమనే పల్లకిలో.. అందమనే బాలికలా

వాలు కనుల వలపు గనుల నీలి మెరుపులు

పిలుపులేవో మేలుకొలిపే ఈ ఉషస్సులో

ఇంద్రధనుస్సు చీర కట్టి.. చంద్రవదన చేతబట్టే

చుక్కలకే కులుకొచ్చిందంట.. సూర్యుడికే కునుకొచ్చిందంట

ChimataMusic.com
Patha Patala Parnasala